
RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 01 సోమవారం సంపుటి : 28 సంచిక : 01







## కార్యసాధకుడు...

# కరణం గారి అబ్బాయి

### - ఏ రంగంలో నైనా రాణించగల దిట్ట



అగ్ని న్యూస్, మార్కాపురం: అనుకున్న పని అక్షరాల చేయడం ,ఎంతటి కార్యన్నైనా సాధించగల మానసిక దృఢత్వం, పది మందిని దగ్గర చేసుకోగల చిరునవ్వుల హావ భావం, పనిని పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించడంలో ఆరితేరిన నైపుణ్యం ఆయన సొంతం. మార్కాపురం పట్టణంలో చిన్న లకు పెద్దలకు సుపరిచితుడు, ఆయనే వాలిచర్ల కేశవరావు. ఒకప్పటి మార్కాపురం కరణం గారి అబ్బాయి. వాలిచర్ల కేశవ రావు జనవరి 1, 1969 లో మార్కాపురం తాలూకా కరణం వాలిచర్ల వెంకట లక్ష్మీనరసింహా రావు, సీతారామమ్మ లకు పంచమ పుత్రుడిగా జన్మించాడు.కేశవరావు విద్యాభ్యాసం మార్కాపురం లోనే జరిగినది10వ తరగతి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1982 నుండి 83లో పూర్తి చేశారు.తర్వాత మార్కాపురం లోని ఎస్ పి కే పి కాలేజ్ లో ఇంటర్ విద్యను 83 నుండి 85 వరకు అభ్యసించారు.

2లో

# అట్టహాసంగా అగ్ని క్యాలెండర్ ఆవిష్కరణ



అగ్ని న్యూస్, మార్కాపురం: అగ్ని న్యూస్ 2024వ సంవత్సరం క్యాలెండర్ ను టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా లో అగ్ని న్యూస్ పత్రిక పారదర్శకంగా కథనాలు ఇస్తూ

2లో

## మొదటి పేజీ తరువాయి

### కార్యసాధకుడు... కరణం గారి అబ్బాయి

గ్రాడ్యుయేషన్ విద్యను మార్కాపురం ఎస్వీకేపీ కాలేజీలో 1985 నుండి 88లో అభ్యసించారు. చిన్నతనము నుండి పలు సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. చిన్నతనము నుండి మార్కాపురం తాలూకా బ్రాహ్మణ సంఘం నుండి శంకర జయంతి ఉత్సవాలలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గానూ, మార్కాపురం పురుగుమందుల అసోసియేషన్ సెక్రటరీగాను, రోటరీ క్లబ్ సభ్యుడిగా, త్రిపురాంతకంలోని ఆనంద నిలయములో కార్యవర్గ సభ్యులు గా పనిచేశారు. 2006 లో బజాజ్ అలయన్స్ లో ఇన్సూరెన్స్ సేల్స్ మేనేజర్ గా జీవితం ప్రారంభించి 27 సంవత్సరములు నిర్విరామముగా ఇన్సూరెన్స్ కంపెనీ కి సేవలు అందించారు. ప్రస్తుతం హెచ్డిఎఫ్సి లైఫ్ ఇన్సురెన్స్ లో ఏరియా హెడ్ గా ఉంటూ అనేక సేవలను అందిస్తూ పదిమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఆధ్యాత్మికపరంగ, 1989 నుండి ఇప్పటి వరకు నిర్విరామముగా ప్రతి సంవత్సరము అయ్యప్ప దీక్ష మాలను ధరించడం ఈయన ప్రత్యేకథ, మార్కాపురం శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవాలయానికి చైర్మన్ గా అనేక ఆధ్యాత్మిక సేవలను, అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఏరంగంలో పనిచేసినా అపజయం ఎరుగని రీతిలో ముందుకు సాగుతున్న వ్యక్తి కేశవరావు. ఆయన జన్మదినం సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు.

### అట్టహాసంగా అగ్ని క్యాలెండర్ ఆవిష్కరణ




మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు. మంచి మంచి విశ్లేషణ లతో సమకాలీన రాజకీయ వ్యవహారాల ను అందిస్తుంది అని కీర్తించారు. క్యాలెండర్ లో మార్కాపురం లోని ప్రముఖ ప్రదేశాలు ప్రచురించడం చాలా బాగుంది అని అన్నారు. ఆవిష్కరణ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవాలయం మాజీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం, 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్,టీడీపీ మార్కాపురం మండల కమిటీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, మాజీ ఎయంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, తర్లుపాడు మండల కమిటీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, మండల నాయకులు కంచర్ల కాశయ్య, వెంకటరెడ్డి, మాలపాటి వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ చిలకపాటి చెన్నయ్య,గుంటక శ్రీనివాస్ రెడ్డి, బొగ్గు శేఖర్‌రెడ్డి,కందుల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అగ్ని న్యూస్ ఎడిటర్ కాళంరాజు రామకృష్ణ, స్టాఫ్ రిపోర్టర్ గుమ్మ నాగార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన గణిత నమూనా

## - ఆసక్తిని రేకెత్తించే ప్రదర్శనలు














అగ్ని న్యూస్, మార్కాపురం: శ్రీనివాస రామానుజన్ స్పూర్తిని మనసులోనింపుకుని గణితం పై ప్రత్యేక శ్రద్ద వహించి చక్కటి భవిష్యత్తు పొందాలని,ఉపాధ్యాయులు కూడా పిల్లలలో భయం పోయేటట్లుగా వారిలో గణితం పట్ల ఆసక్తి కలిగే విదంగా ప్రయత్నించాలని అప్పుడే విద్యార్థులు గణితంలో అమోఘంగా రాణిస్తారని డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర రావు తెలిపారు.ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 136 వ జన్మదినం సందర్బంగా జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు కాళంరాజు వేణుగోపాల్ తీర్చిదిద్దిన "రామానుజన్ గణిత పార్క్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.వృత్తి రీత్యా గణిత ఉపాధ్యాయుడు అయిన ఆయన, చక్కటి మోడల్స్ తో , ఆకట్టుకునే రంగులతో ఎంతో శ్రమకు ఓర్చి వేణుగోపాల్ తయారు చేసిన ప్రాజెక్టులను ఒక్కొక్క దానిని గురించి ఓపికగా విని,ఎంతోఆసక్తితో గమనించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల పట్ల ప్రేమ, వృత్తిపట్ల అంకితభావం, ఎంతో ఓపిక, ఆసక్తి ఉంటే గానీ ఇటువంటి అద్భుత కళాఖండాలు సృష్టించలేమని,నిజంగాఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయుడిని,అతడిని ప్రోత్సహించి వెన్నుదన్నుగా నిలిచిన ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి ని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ప్రపంచ గణితానికి వెలుగు చుక్క లా మారి తన స్వయం కృషితో భారతీయులందరూ గర్వంగా చెప్పుకునేలా ఒక గొప్ప స్థానాన్ని అలంకరించి నేడు, రేపటి తరాలకు స్పూర్తిగా నిలిచిన శ్రీనివాస రామానుజన్ ఎంతైనాఆదర్శప్రాయుడని ఆయన ఆశయాలకు అనుగుణంగావిద్యార్థులు గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి భవిష్యత్తు ను తీర్చిదిద్దుకోవాలని అభిలషిస్తూ ఎంతో శ్రమతో, చక్కటి మోడల్స్ ను తయారు చేసిన ఉపాధ్యాయుడువేణుగోపాల్ ని అభినందిస్తూ, అదే పట్టుదలతో విద్యార్థులు కూడా చక్కటి మోడల్స్ చేసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినబాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి ఆకాంక్షించారు...

### అలరించిన గణిత పార్క్....

జాతీయ గణిత దినోత్సవం సందర్బంగా పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కాళంరాజు. వేణుగోపాల్ గారు తీర్చిదిద్దిన "రామానుజన్ గణిత పార్క్" ఉపాధ్యాయులను, విద్యార్థులను ఎంతగానో అలరించింది... విద్యార్థులుఅయితే ఒకింత సంభ్రమాశ్చర్యాలకు గురి అవుతూ ఉపాధ్యాయుడు వేణుగోపాల్ ని ప్రశంసించడం విశేషం...దాదాపు 10 అడుగుల పొడవుతో, 8అడుగుల వెడల్పుతో చక్కటి నమూనాలతో ఇటీవలే అందంగా తీర్చిదిద్దబడిన లైబ్రరీ రూమ్ లో ఏర్పాటు చేయడంతో కొత్త కళ వచ్చింది.అడుగడుగునా గణితానికి సంబంధించిన విశేషాలు ,ఆటలు,అనేక వివరాలతో అమర్చిన పార్క్ చూడ ముచ్చటగా ఉండడంతో పాటు గణిత మేధను పురికొల్పేలా ఉందనడంలో ఆశ్చర్యం లేదని చెప్పవచ్చు..

### గణిత వైకుంఠపాలీ....

భారతీయ గణిత శాస్త్రవేత్తలను, 3 డీ,2 డీ బొమ్మలను, గణిత గుర్తులను, కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు మొదలయిన వాటిని ఉపయోగిస్తూ చక్కగా అమర్చిన వైకుంఠపాలీ పిల్లల్ని మాత్రమే కాక పెద్దలను కూడా ఆలోచించేలా చేసింది...


### గణిత జయింట్ వీల్....

త్రిభుజ నమూనాలు,చతుర్భుజ నమూనాలు మొదలయిన వాటిని ఉపయోగించి చక్కగా అమర్చిన గణిత జయింట్ వీల్ కూడా చూడగానే ఉల్లాస పరిచేటట్లు ఉండడం విశేషం..పిల్లలు సరదాగా దానిని ఊపుతూ సంతోషపడడం ఒకింత ఆశ్చర్యం....


"పై" ప్రాముఖ్యతను తెలియజేసేలా ఆకర్షణీయమైన నమూనాతో మనకు స్వాగతం చెబుతూనే," పై" విలువను 100స్థానాల వరకు తెలియజేయడం చాలా బాగుంది.ఎంతో అందంగా తీర్చిదిద్దిన గణిత ఫన్ గేమ్ కూడా చూపరులను విశేషంగా ఆకర్షిస్తుంది. రామానుజన్ నంబర్ గా విశేష కీర్తి సంపాదించిన 1729 ని విద్యార్థులకు పరిచయం చేయడానికి ఒక గేమ్ రూపంలో రూపొందించడం విశేషం.కాంపౌండ్ వాల్ కి అటూ ఇటూ ప్రపంచ గణిత మేధావులను పరిచయం చేస్తూ వారు గణితానికి చేసిన అమోఘమైన సేవలను తెలియజేస్తూ చేసినఫోటోలు విద్యార్థులను,ఉపాధ్యాయులను విశేషంగా అలరించింది.దానిని చదువుతూ వారిలో మాకు ఎవరు తెలుసా అని వారిలో వారే చర్చించుకోవడం విశేషం.ఇవే గాక వృత్త నమూనాలు, త్రిభుజ నమూనాలు పాలీగాన్ ఫ్యామిలీ నమూనా, పాస్కల్ త్రిభుజం వృత్తాలు, చక్కటి రోడ్లు, రామానుజన్ నంబర్ ఇలా ఎన్నో ప్రత్యేకతలతో తీర్చిదిద్దిన ప్రాజెక్ట్ ఒక చక్కటి నమూనాగా పలువురి ప్రశంశలు అందుకుంది.ఈ కార్యక్రమంలో పాఠశాలగణిత ఉపాధ్యాయులు ఆంజనేయులు, వినోద్, భారతి,రంగాచారి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511


స్నేహశీలి,
ఆప్యాయత అనురాగాలకు చిరునామా
చిరునవ్వుతో పలకరించే
మా శ్రేయోభిలాషి
శ్రీ వాలిచెర్ల కేశవరావు గారికి
( చైర్మన్ : శ్రీ జగదాంబ సమేత
మార్కండేశ్వర స్వామి దేవస్థాన కమిటి )
జన్మదిన శుభాకాంక్షలు
ANANDINI APARTMENTS
3BHK
2BHK
Plots for SALE
Turn Your Dream Into Reality
A Prestigious Product From
SR INFRA
Lakshmi Chennakesava Nagar,
Opp. Eswaramma Temple,
MARKAPUR
Peram Suresh Babu
83283 67911
Ramadugu Ramesh
94402 48470



మా మార్గదర్శకులు
మా శ్రేయోభిలాషి
శ్రీ వాలిచెర్ల కేశవరావు గారికి
( చైర్మన్ : శ్రీ జగదాంబ సమేత
మార్కండేశ్వర స్వామి దేవస్థాన కమిటి )
జన్మదిన శుభాకాంక్షలు
ఇమ్మడిశెట్టి వీరారావు
గాయత్రి ట్రేడర్స్
మార్కాపురం
పానుగంటి సతీష్
ఓంసాయి ట్రేడర్స్
మార్కాపురం
HAPPY BIRTHDAY


నూతన సంవత్సర & జన్మదిన
శుభాకాంక్షలు
HAPPY 2024 NEW YEAR
మంచి మనిషి...
మా అందరికి ఆదర్శప్రాయుడు
మా బావగారు
శ్రీ వాలిచెర్ల కేశవరావు గారికి
( చైర్మన్ : శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థాన కమిటి )
జన్మదిన శుభాకాంక్షలు
తాళ్ళపల్లి సుబ్బారావు
డాక్యుమెంట్ రైటర్, మార్కాపురం


స్నేహశీలి, ఆప్యాయత అనురాగాలకు చిరునామా
చిరునవ్వుతో పలకరించే
మా ఆత్మీయులు
శ్రీ వాలిచెర్ల కేశవరావు గారికి
( చైర్మన్ : శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థాన కమిటి )
జన్మదిన శుభాకాంక్షలు
గ్రంధే రామ్ చరణ్
Yagnasri Enterprises- Markapur


మృధు స్వభావి .... మా జీవిత లక్ష్యాలను నిర్ధేశిస్తూ....
మమ్మల్ని ప్రగతి పథాన నడిపిస్తున్న మా మార్గదర్శకులు
శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థాన కమిటి ఛైర్మన్
శ్రీ వాలిచెర్ల కేశవరావు గారికి
హార్థిక జన్మదిన
శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
కె.గురుస్వామి రెడ్డి
ABM
కె.ఆంజనేయులు
ABM
ఎ.మధు
ABM
యస్. భరత్ కుమార్
ABM
పి.శ్రీనివాసరావు
ABM
బి.తులసిరామ్
ABM
పి.మోహన్
CSE
కె.కృష్ణారెడ్డి
OFFICE STAFF
HDFC Life
Sar utha ke jiyo!
HDFC LIFE INSURANCE
MARKAPUR BRANCH


మంచి మనిషి...
మా అందరికి ఆదర్శప్రాయుడు
మా అన్నయ్య
శ్రీ వాలిచెర్ల కేశవరావు గారికి
ఛైర్మన్ : శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థాన కమిటి
జన్మదిన
శుభాకాంక్షలు
తమ్ముడు:
వాలిచెర్ల నారాయణరావు
GEENI COMPUTURS- Dornala Bus Stand , Markapur


అందరివాడు ...
ఆప్యాయతకు మంచిపేరు
మా చిరకాల నేస్తం
వి.కేశవరావు
శ్రీ వాలిచెర్ల కేశవరావు గారికి
( ఛైర్మన్ : శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థాన కమిటి )
జన్మదిన
శుభాకాంక్షలు
మిత్రుడు ...
కొప్పరపు శ్రీనివాసరావు
మార్కాపురం

# నిబద్ధత గల అధికారి పోస్టల్ సుభాని



**- పదవీ విరమణ సభలో ఎమ్మెల్యే అన్నా**

అగ్ని న్యూస్,మార్కాపురం: వృత్తి పట్ల అంకితభావం, నిజాయితీతో కష్టపడి పనిచేస్తే మనస్తత్వం ఉన్న వ్యక్తి కాబట్టే దాదాపుగా నాలుగు దశాబ్దాలకు పైగా పోస్టల్ శాఖలో పోస్ట్ మాస్టర్ గా సయ్యద్ సుభాని సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అయన సేవలను కొనియాడారు.స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన సయ్యద్ సుభాని పదవి విరమణ సభ కార్యక్రమం ఆదివారం పట్టణంలోని పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ అధ్వర్యంలో ఏఐపిఇయు రాష్ట్ర సహాయ కార్యదర్శి నూనె రమణారెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ సుభాని తనకు బాల్య మిత్రులని, మొదటినుంచి సేవా దృక్పథంతో పని చేసే వారని, అందువల్లనే నాలుగు దశాబ్దాల పాటు ఇదే ప్రాంతంలో ప్రజలతో మమేకమై పనిచేశారని అన్నారు. బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం సుభాని రాబోవు రోజుల్లో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలని ఆశిస్తున్నట్లు అన్నారు.జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ సుభాని తనకు బాల్య మిత్రులని, చిన్నప్పటి నుండే విద్యతోపాటు క్రీడల్లో కూడా ముందుండేవారని అన్నారు.ఆయన వృత్తి పట్ల చిత్తశుద్ధి క్రమశిక్షణ ఉండబట్టే ఈ స్థాయిలో ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు.ఏఐపిఈయు సర్కిల్ సెక్రెటరీ బి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తోటి ఉద్యోగులతో ఎంతో హుందాగా నడుచుకుంటూ అందరితో ఆప్యాయతో ఉండే వ్యక్తి సుభాని అని అన్నారు.పోస్టల్ శాఖ రిటైర్డ్ ఏడి పి. సిద్దయ్య మాట్లాడుతూ సుభాని ఉద్యోగ నిర్వహణలో సమర్థవంతంగా పనిచేస్తూనే మరోవైపు తోటి ఉద్యోగుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలను కొనసాగించారని అన్నారు. సన్మాన గ్రహీత, పోస్ట్ మాస్టర్ సయ్యద్ సుభాని మాట్లాడుతూ 41 సంవత్సరాల ఉద్యోగ కాలంలో తన ఎదుగుదలకు తోటి ఉద్యోగులు అందించిన సహకారం మరవ లేనిదని, అలాగే ప్రజలు చూపించిన అభిమానం ఎన్నటికీ మర్చిపోనని అన్నారు.తన ఉన్నత స్థితికి కారణమైన పోస్టల్ శాఖకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.పదవి విరమణ చేసిన సందర్భంగా సన్మాన గ్రహీత సయ్యద్ సుభానికి పోస్టల్ ఉద్యోగులతో పాటు పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డివిజన్ విద్యాశాఖ అధికారి సిహెచ్. పి. వెంకట రెడ్డి, నియోజక వర్గ బిసి సంఘం అధ్యక్షులు ఇ.రంగస్వామి గౌడ్,ఎస్ఎస్ ఓస్ యమ్ హెచ్ శర్మ, ఎస్ పి వో కె.శ్రీనివాసులు, విశ్రాంత ఎస్ పివొస్ పీవీఎల్ఎన్బి ప్రసాద్, రాష్ట్ర ఏఐపిఇయు మాజీ సి ఎస్. డిఏఎస్ వి ప్రసాద్, ఎన్జీవో యూనిట్ సెక్రటరీ వడ్లమాని శ్రీనివాస్, ఎపియుడబ్లూజే కౌన్సిల్ సభ్యులు యన్ వి రమణ,మున్సిపల్ కౌన్సిలర్ ఎం. సిరాజ్ భేగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ కవాతుకు కంభం విద్యార్థి


అగ్ని న్యూస్, కంభం: ఈనెల 26 న ఢిల్లీ లో జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించే “కవాతు” కార్యక్రమానికి కంభం విద్యార్థికి అవకాశం దక్కింది. స్థానిక వాసవి కళాశాల ఎన్.సి.సి విద్యార్థి నల్లబోతుల భరత్ కుమార్ కవాతు కు ఎంపికయ్యారు.భరత్ కుమార్ ను హైదరాబాద్ లో జరిగిన పి.ఆర్.ఈ – ఆర్. డి.సి 1 మరియు 2 నందు ఎన్నుకోవటం జరిగినది.ఈ సందర్భంగా వాసవి విద్యాసంస్థల అధినేత “గోళ్ళ రత్నం” (బాబు), ప్రిన్సిపల్ కే.రాము, డి.సి.హెచ్ వెంకట్ రెడ్డి, ఏ.ఎన్.ఓ ప్రసాద్ భరత్ కుమార్ ను అభినందించారు.

# రెడ్డి సంక్షేమ సేవాసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే 2024 సంవత్సరం నూతన క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించారు. మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ నూతన సంవత్సరం క్యాలెండర్ కు సహకరించినరెడ్డి సంఘం వ్యాపారస్తులకి, ఉపాధ్యాయులకు రెడ్డి సోదర సోదరీమణులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరు పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని గుంటక తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణ వెంకట నరసింహారెడ్డి,టౌన్ అధ్యక్షుడు తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి, మండల అధ్యక్షులు కుందురురమణారెడ్డి ,సోషల్ మీడియా కన్వీనర్ కందుల లక్ష్మిరెడ్డి ,రెడ్డి సంఘం సభ్యులు వెన్న వెంకటరెడ్డి, భత్తుల వెంకటరెడ్డి, కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి,దుగ్గి పరమేశ్వర్ రెడ్డి,గోరంట్ల చిన్నవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ గా రవీంద్ర




అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మునిసిపల్ కమిషనర్ గా రవీంద్ర బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో మార్కాపురం కమీషనర్ గా పనిచేసి బదిలీ పై బాపట్ల కు వెళ్ళారు. ఇక్కడ పనిచేస్తున్న కమీషనర్ గిరి కుమార్ బదిలీ కావడంతో,ఆయన స్థానంలో రవీంద్ర మార్కాపురం కమీషనర్ గా విధుల్లో చేరారు.సౌమ్యునిగా , విధి నిర్వహణలో నిజాయితీగా ఉంటాడనే మంచి పేరు రవీంద్ర కు ఉంది. మార్కాపురం పట్టణంలో ప్రధాన సమస్యలు పరిష్కారం కోసం కమీషనర్ రవీంద్ర కృషి చేయాలని ఆకాంక్షిద్దాం.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

01 సోమవారం,జనవరి 2024

# వైసీపీ ప్రభుత్వంలో స్కాములు లేని స్కీమే లేదు

- మాజీ ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్, పొదిలి: రాష్ట్రంలో అరాచక శక్తుల పాలన సాగుతుందని, ఏ స్కీం చూసినా స్కాం ఉంటుంది అని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పొదిలి పట్టణంలో ఆయన ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు పాదయాత్ర నిర్వహించిన జగన్ రెడ్డి, పాదయాత్ర హామీల అమలులో అధికారంలోకి వచ్చిన తర్వాత 85శాతం విఫలం అయ్యారని ఆరోపించారు. నవరత్నాలు నవ మోసాలయ్యాయని, పాదయాత్రలో మొత్తం 199 మేనిఫెస్టో హామీలు ఇచ్చారని అమలు చేసింది కేవలం 17 మాత్రమేనని చెప్పారు.పాదయాత్రలో సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి, చివరకు ఇప్పుడు ఏ ఊరిలో ఎక్కడ చూసినా బెల్టు షాపులు కనిపిస్తున్నాయని కందుల నారాయణరెడ్డి అన్నారు. పేదల పొట్ట కొట్టి వైసిపి నాయకులు బెల్ట్ షాపుల ద్వారా సంపాదన ధ్యేయంగా ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారని , ఇక ఇసుక స్కామ్ లో ఇసుక ధరలు పెంచి పేదల పొట్ట కొట్టి ఎక్కడ చూసినా వైసీపీ నాయకులు వేల కోట్లు గడించారని, సిమెంట్ ధరలు ఇప్పుడు చుక్కలంటాయని,భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని తెలిపారు. ఇలా వైసీపీ ప్రభుత్వంలో స్కాములు లేని స్కీము లేదని, వైసిపి పాలనంత స్కాముల మయమని ఉద్ఘాటించారు.వెలుగొండ ప్రాజెక్టును అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో పూర్తి చేస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన, ఇప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలు గడచినా ఇప్పటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు.ఇక పొదిలి లోని పెద్ద చెరువుతో పాటు,మూడు చెరువులను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు గా మార్చి సాగర్ నీటితో నింపి పొదిలి దాహార్తిని తీరుస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి ఇప్పటికీ దాన్ని పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. వ మార్కాపురం చెరువును ట్యాంక్ బండ్ చేస్తానని ఇచ్చిన హామీ పత్తా లేకుండా పోయిందని, ఇలా ఏది చూసినా పాదయాత్రలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టేశారని విమర్శించారు.ప్రెస్ మీట్ లో పొదిలి నాయకులు వెంకటేశ్వరరెడ్డి,పెదబాబు ఓబుల్ రెడ్డి ఖుర్దుస్, చిన్నపరెడ్డి,మండల నాయకులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండను..రావద్దు

- ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి




అగ్ని న్యూస్, మార్కాపురం: కొన్ని ప్రత్యేక కారణాల వలన తాను నేడు మార్కాపురంలో ఉండడం లేదని, అభిమానులు ఎవరు కూడా మార్కాపురంలో తనను కలిసేందుకు రావద్దని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి తెలిపారు.ఆయన ఆదివారం మీడియా ద్వారా సందేశం ఇస్తూ, ప్రజలంతా నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తాను అందుబాటులో లేనందున ఎవరు కూడా తన కోసం మార్కాపురం రావద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అత్యాచార ఘటన లో యువకుడు అరెస్టు




అగ్ని న్యూస్, మార్కాపురం:మండలంలోని రాయవరం గ్రామంలో వృద్ధురాలిపై అత్యాచారం చేసిన ఘటన లో యువకుడి ని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.డిసెంబర్ 28వ తేదీ న రాత్రి తన ఇంటిలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందిన దేవండ్ల కమల్నాథ్ అనే యువకుడు అత్యాచారం చేసి పారిపోగా దానిపై మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్లో రేప్ కేసు నమోదు చేశారు. మార్కాపురం డిఎస్పి జి. వీర రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, తన సిబ్బందితో కలిసి బృందాలుగా ఏర్పడి ముద్దాయి కోసం గాలింపు చేపట్టారు.ఆదివారం మధ్యాహ్నం ముద్దాయిని మండలంలోని రాయవరం గ్రామంలో మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు అరెస్టు చేశారు.

## బూత్ కమిటీల నియామకం



అగ్ని న్యూస్, తర్లుపాడు: మార్కాపురం అసెంబ్లీ తర్లుపాడు మండలంలో 12 బూత్ కమిటీలను వేసినట్లు మార్కాపురం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి పీవీ కృష్ణారావు తెలిపారు.ఈకార్యక్రమంలో తర్లుపాడు మండల కమిటీ అధ్యక్షులు లక్ష్మీ రెడ్డి , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండలరావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.వచ్చే ఎన్నికల్లో పార్టీ పటిష్టతకు బూత్ కమిటీలు కృషి చేయాలని కృష్ణారావు కోరారు.

## రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన లైట్లను ప్రారంభించిన వైస్ చైర్మన్ ఇస్మాయిల్



అగ్ని న్యూస్, మార్కాపురం: 5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన లైట్లను మార్కాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ ఆదివారం ప్రారంభించారు. మార్కాపురం ఎమ్మెల్యేకేపీ నాగార్జున్ రెడ్డి కృషితో ఈ లైట్లను ఏర్పాటు చేసినట్లు వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాస రెడ్డి , మునిసిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్ , కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, చాటకొండ చంద్ర,హర్షిత బాబి,దొడ్డ భాగ్యమ్మ నాగిరెడ్డి, షెక్షా, ఎలక్ట్రికల్ఏడి, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర , డిఈ,సుభాని, ఏఈ ఆదినారాయణ, కోఆప్షన్ సభ్యులు అమీరుల్లా ఖాన్, మయూరి కాసిం, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్భాస్కర్ రెడ్డి, బొగ్గరపు శేషయ్య, నాయకులు రంగయ్య, విజయ్, శీను, ఆసిఫ్ ఖాన్ తదితరులు ఉన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)